

చేర్యాల నుంచి జనగామకు తరలివెళ్తున్న పెద్దరాజుపేట గ్రామస్తులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు





చేర్యాల : జనగామకు తరలివెళ్తున్న నాగపురి గ్రామస్తులు, బీఆర్ఎస్ నాయకులు



ప్రజా ఆశీర్వాద సభకు కొమురవెల్లి నుంచి తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

# దారులన్నీ జనగామ వైపే..

చేర్యాల, అక్టోబర్ 16 : జనగామలో సోమవారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు చేర్యాల ప్రాంతం నుంచి ప్రజలు, గులాబీ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, ధూళిమిట్ట మండల కేంద్రాలతో పాటు చేర్యాల పట్టణం నుంచి 25 వేలకు పైగా క్రూజర్లు, ఆటోలు, కార్లు, సుమోలు తదితర వాహనాల్లో ప్రజలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. ఆయా గ్రామాల దారులన్నీ జనగామ వైపే కదలిపోయారు. గ్రామాల్లో ప్రజలు స్వచ్ఛందంగా పులిహోర తయారు చేసుకొని నీటి క్యాన్లను వెంట తీసుకువెళ్లారు. దారిలో తమ వాహనాలను ఆపుకొని పులిహోర తిని జనగామ కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభకు చేరుకున్నారు. సభకు తరలినవారిలో ఆయా పట్టణ, మండల ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు, కౌన్సిలర్లు, గ్రామ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు ఉన్నారు.

**కొమురవెల్లిలో..**

కొమురవెల్లి, అక్టోబర్ 16 : జనగామ జిల్లా కేంద్రంలో జరిగిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు కొమురవెల్లి మండలం నుంచి బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. సభకు తరలివెళ్లినవారిలో జడ్పీటీసీ సిలువేరు సిద్ధప్ప, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గీస భిక్షపతి, వైస్ ఎంపీపీ రాజేందర్‌రెడ్డి, సర్పంచ్ సార్ల లతాకిష్టయ్య, భారత జాగృతి రాష్ట్ర నాయకుడు పబ్బోజు విజేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మెరుగు కృష్ణాగౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ బత్తిని నర్సింహులు గౌడ్, మాజీ సర్పంచ్ పడిగన్నగారి మల్లేశం, బీఆర్ఎస్ మల్లన్న ఆలయ మాజీ డైరెక్టర్ ముత్యం నర్సింహులు, కొమురవెల్లి ఉపసర్పంచ్ కొండ శ్రీధర్, బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు ఏర్పుల మహేశ్, నాయకులు గొల్లపల్లి కిష్టయ్య, తలారి కిషన్, మెరుగు శ్రీనివాస్‌గౌడ్, నర్ర రఘువీరారెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు ఉన్నారు.



ప్రజా ఆశీర్వాద సభకు తరలివెళ్తున్న చేర్యాల పట్టణ ప్రజలు, పార్టీ నాయకులు

**ప్రజా ఆశీర్వాద సభకు తరలివెళ్లిన ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు**

**మద్దూరులో..**

మద్దూరు(ధూళిమిట్ట), అక్టోబర్ 16 : జనగామలో నిర్వహించిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు మద్దూరు, ధూళిమిట్ట మండలాల్లోని అన్ని గ్రామాల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు వివిధ వాహనాల్లో భారీగా తరలివెళ్లారు. జనగామకు తరలివెళ్లివారిలో ఎంపీపీ బద్దిపడిగె కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ మద్దూరు, ధూళిమిట్ట మండలాల అధ్యక్షులు మేక సంతోష్‌కుమార్, మంద యాదగిరి, వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమలతామల్లేశం, పీఏసీఎస్ చైర్మన్ నాగిళ్ల తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, వరలక్ష్మీసాగర్, మద్దూరు, ధూళిమిట్ట సర్పంచులు కంఠారెడ్డి జనార్దన్‌రెడ్డి, దుబ్బుడు దీపికావేణుగోపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఖాజా ఆరీఫ్, మాజీ జడ్పీటీసీ నాచగోని పద్మావెంకట్‌గౌడ్, నాయకులు నాంపల్లి చంద్రశేఖర్, నారోజు శ్రీనివాస్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ గ్రామాల అధ్యక్షులు, నాయకులు ఉన్నారు.



మద్దూరు నుంచి జనగామకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు





ధూళిమిట్ట నుంచి జనగామకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

## చేర్యాలపై నాకు ప్రత్యేక ప్రేమ

- రారా..పోరా అనే చిన్ననాటి స్నేహితులు ఉన్నారు
- చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేస్తాం
- జనగామ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

చేర్యాల, అక్టోబర్ 16 : చేర్యాల ప్రాంతంపై నాకు ప్రత్యేక ప్రేమ ఉందని, చేర్యాల, మద్దూరు, లద్నూరుల్లో రారా..పోరా అనే చిన్ననాటి స్నేహితులు ఉన్నారని సోమవారం జనగామలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ తన ప్రేమను చాటుకున్నారు. చేర్యాల ప్రాంతంలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, మరోసారి ఎన్నికల ముగిసేలోపు చేర్యాలకు వస్తా, అక్కడ మరో సభను పెట్టుకుందామని సీఎం ప్రకటించారు. అంతే కాకుండా బీఆర్ఎస్ అభ్యర్థి పల్లాను అత్యధిక మెజార్టీతో గెలిపించి తన వద్దకు తీసుకురావాలని సీఎం చెప్పారు. ప్రభుత్వం ఏర్పడిన నెలరోజుల్లోనే చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, ధూళిమిట్ట మండలాలను కలిపి చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేస్తానని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారు. మల్లన్నసాగర్ నుంచి ప్రత్యేక కాల్వల ద్వారా తపాస్‌పల్లి రిజర్వాయర్‌కు నీటిని పంపింగ్ చేయడంతోపాటు జనగామ నియోజకవర్గంలోని వివిధ రిజర్వాయర్లకు సైతం గోదావరి జలాలు వస్తాయన్నారు. శాశ్వతంగా జనగామ, చేర్యాల ప్రాంతం సస్యశ్యామలంగా ఉంటుందన్నారు. పలుమార్లు సీఎం కేసీఆర్ జనగామ సభలో చేర్యాల పేరును ప్రస్తావించడంతో సభకు తరలివెళ్లిన స్థానికులు, గులాబీ శ్రేణులు ఆనందంతో కేరింతలు కొట్టారు. సీఎం కేసీఆర్ మాటలతో చేర్యాల ప్రాంతం పులకించిపోయింది. దీనికి తోడుగా మాజీ ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ముస్త్యాల బాల్‌నర్సయ్యతో సీఎం కేసీఆర్ మాట్లాడి కరచాలనం చేశారు. రాష్ట్ర ఆప్కో మాజీ చైర్మన్ శ్రీరాములు సీఎం కేసీఆర్‌తో బస్సులో వచ్చారు.

**చేర్యాల సమస్యలను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లిన 'పల్లా'..**

జనగామ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి చేర్యాల ప్రాంతంలో నెలకొన్న ప్రధాన సమస్యలను సభలో సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, ధూళిమిట్ట మండలాలతో కలిపి రెవెన్యూ డివిజన్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. చేర్యాలలో మినీ స్టేడియం, పట్టణంలోని పెద్దచెరువు, కొమురవెల్లి మల్లన్న క్షేత్రంలోని మల్లన్న చెరువును ఆధునీకరించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై సీఎం కేసీఆర్ స్పందించి తప్పకుండా సమస్యలన్నీ పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో స్థానిక ప్రజలు, గులాబీ శ్రేణులు రెట్టింపు ఉత్సాహంతో ఉన్నారు. యువజన సంఘాలు సైతం హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

# జనగామలో 'పల్లా' గెలుపు ఖాయం



చేర్యాలలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ స్వరూపారాణి, నాయకులు

**ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు**

చేర్యాల, అక్టోబర్ 16 : వచ్చే ఎన్నికల్లో జనగామ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలుపు ఖాయమైందని మున్సిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపారాణీ శ్రీధర్‌రెడ్డి, వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ సుంకరి మల్లేశంగౌడ్, వైస్ చైర్మన్ పుర్మ వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ముస్త్యాల బాల్‌నర్సయ్య అన్నారు. సోమవారం జనగామ సభకు తరలివెళ్తున్న సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ సీఎం కేసీఆర్ విడుదల చేసిన మేనిఫెస్టోతో ప్రతిపక్షాల మైండ్‌బ్లాక్ అయిపోయిందన్నారు. అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ మేనిఫెస్టో తయారు చేశారన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు సీట్లను నోట్లకు అమ్ముకుంటున్నారని, రేపు అధికారంలో వస్తే రాష్ట్రాన్ని టోకుగా అమ్మేస్తారని ఎద్దేవా చేశారు. ప్రతిపక్ష పార్టీలు చేసే అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మొద్దన్నారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధి ఫలాలు కండ్లముందర కనిపిస్తున్నాయని చెప్పారు. చేర్యాల ప్రజల ఆకాంక్ష మేరకు ఈ ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిందని బీఆర్ఎస్ సర్కారు మాత్రమేనన్నారు. తరలివెళ్లిన వారిలో మండల అధ్యక్షుడు అనంతుల మల్లేశం, ఎంపీపీ కరుణాకర్, బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గదరాజు చందు, జింకల పర్వతాలు, జిల్లా గ్రంథాలయ కమిటీ సభ్యుడు మేడిశెట్టి శ్రీధర్, బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు ముస్త్యాల నాగేశ్వర్‌రావు, బీఆర్ఎస్‌వై నాలుగు మండలాల అధ్యక్షుడు శివగారి అంజయ్య, మైనార్టీ అధ్యక్షుడు బీరెడ్డి ఇన్నారెడ్డి, నాయకులు ఆకుల రాజేశ్‌గౌడ్, రావుల ఉమేశ్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## సీఎం కేసీఆర్ సభ సక్సెస్ చేసిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు



పెసరు సాంబరాజు

అక్కన్నపేట, అక్టోబర్ 16 : హుస్నాబాద్‌లో సీఎం కేసీఆర్ ప్రజా ఆశ్వీరాద సభకు ఆదివారం అక్కన్నపేట మండలం నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రతిఒక్కరికీ ప్రోగ్రాం మండల ఇన్‌చార్జి, రాష్ట్ర ఆయిల్‌పామ్, రైతు వెల్ఫేర్ ఉపాధ్యక్షుడు ఎడ్ల సోమిరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పెసరు సాంబరాజు, ఎంపీపీ మాలోతు లక్ష్మీబీలూనాయక్, జడ్పీటీసీ భూక్యా మంగ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ అక్కన్నపేట మండలం నుంచి లక్ష్యానికి మించి బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు, పార్టీ సీనియర్ నాయకులు, మాజీ అధ్యక్షులు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, మహిళలు భారీ సంఖ్యలో బహిరంగ సభకు వచ్చారన్నారు. వచ్చే ఎన్నికల్లో హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్‌ను మూడోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ కార్యకర్తలకు పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందన్నారు. పార్టీకి కార్యకర్తలే బలం, బలగమని తెలిపారు.